
# గోయిబిబోతో రాపిడో వన్-స్టాప్ ట్రావెల్ సొల్యూషన్ ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) : గోయిబిబోతో కలసి రాపిడో వన్-స్టాప్ ట్రావెల్ సొల్యూషన్ ప్రారంభించినట్లు రాపిడో సహ వ్యవస్థాపకుడు అరవింద్ సంకా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేక్‌మైట్రిప్ గ్రూప్ సిఇఒ, సహ వ్యవస్థాపకుడు రాజేష్ మాగోవ్, కన్ఫర్మ్ టికెటి,





జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం16 అక్టోబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10




## రాజేంద్రనగర్ లో పార్కు ఆక్రమణలపై ..

# హైడ్రా కొరడా



- -పోలీసులు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు
- -19,878 గజాల పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా
- - కబ్జాల చెర నుంచి 139 కోట్ల విలువైన భూమికి విముక్తి
- -పార్కు స్థలాలకు ఫెనిషింగ్ వేసి హైడ్రా అధికారులు స్వాధీనం

రాజేంద్రనగర్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో పార్కు అక్రమంలో హైడ్రా కొరడా ఝులిపించింది.బుధవారం రాజేంద్రనగర్ మండలం బద్వేల్ – ఉప్పరపల్లి గ్రామాల్లో జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2, లలో ఆక్రమణలకు గురైన 4 పార్కులకు హైడ్రా అధికారులు భారీ పోలీసు బందోబస్తు వద్ద కూల్చి వేశారు.కబ్జా రాయళ్ల నుండి పార్కును విముక్తి కల్పించింది. 19,878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ. 139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ పేరుతో హుడా అప్రూవల్ తో ఏర్పాటు చేసిన జనచైతన్య లేఔట్

వివరాలు 3లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాగంటి సునీత గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గెలుపుకోసం కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. బుధవాం౦ం జరిగిన



5లో..

## కంటోన్మెంట్ అభివృద్ధికి 303 కోట్లు

- కంటోన్మెంట్ ప్రజలకు శుభదినం
- నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద వెల్లడి




2లో..

# కంటోన్మెంట్ అభివృద్ధికి 303 కోట్లు

**- కంటోన్మెంట్ ప్రజలకు శుభదినం**

**- నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద వెల్లడి**






**సికింద్రాబాద్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధికి ఈ 303 కోట్ల తో మరో పెద్ద అడుగు పడింది అని నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం రక్షణ శాఖ భూముల బదలాయింపు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పరిహారంగా ?303 కోట్ల రూపాయలు బ్యాంకులో జమ చేయడం జరిగింది ఈ సందర్భంగా మీడియా సమావేశం తెలిపారు.ఈ సందర్భంగా నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలందరికీ శుభదినం, రక్షణ శాఖ భూముల బదలాయింపుకు సంబంధించిన పరిహార నిధులు విడుదల కావడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ నిధులను మన కంటోన్మెంట్ అభివృద్ధికి వినియోగించనున్నామని తెలిపారు.ఈ నిధులు అందించడంలో సమిష్టి కృషి చేసిన రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్, ఎంపీ ఈటెల రాజేందర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గణేశ్, అలాగే కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని తెలిపారు. ఈ ?303 కోట్ల రూపాయలతో కంటోన్మెంట్‌లో వివిధ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కార్యక్రమాలు త్వరలోనే ప్రారంభమవుతాయి అని బానుక నర్మద వెల్లడించారు.

## గాంధీ మెడికల్ కాలేజీ లో మహిళా అధ్యాపకుల క్రికెట్ మ్యాచ్ జోరు

**- గెలుపొందిన చంద్రవతి జట్టు**

**- పాటలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి**



**సికింద్రాబాద్, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి): గాంధీ మెడికల్** కాలేజ్ డే ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహిళా అధ్యాపకుల క్రికెట్ మ్యాచ్ ఉత్సాహం గా సాగింది. ఈ మ్యాచ్ ను డా. కిరణ్ మాధల, డా. అబ్బయ్య, డా. లెనిన్, డా. అపూర్వ రెడ్డి సమర్ధవంతంగా నిర్వహించారు. చంద్రవతి %శ×% టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని 6 ఓవర్లలో 68/1 పరుగులు చేసింది. దీప్తి %శ×% 54 పరుగులకే పరిమితమై, చంద్రవతి జట్టు 14 పరుగుల తేడాతో విజయం సాధించింది. శ్రేయా (38), మాధురి (34), రేఖా (30), సుచరిత (16) రాణించారు. దీప్తి ఒక వికెట్ తీశారు. మహిళా అధ్యాపకుల క్రీడాస్ఫూర్తిని అభినందించరు. ఈ కార్యక్రమంని ఇంత హలాధాకరంగా ఏర్పాటుతో పాటు ప్రోత్సహించిన ప్రిన్సిపాల్ ఇందిర, సూపరింటెండెంట్ వాణి, వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాలు, డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**- సోషల్ మీడియా పై విద్యార్థులు, యువత జాగ్రత్తగా ఉండాలి**

**- చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి**



**సికింద్రాబాద్, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** సైబర్ నేరాలు, డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన కల్పించేందుకు చిలకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శ్రీ బాలాజీ హైస్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియాను జాగ్రత్తగా వాడాలి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తాయి అన్నారు. ఈ అవగానా కార్యక్రమంలో సీఐ మధుసూదన్ రెడ్డి, ఎస్ఐ రామచంద్ర రెడ్డి, సుదేశ్ హైస్కూల్ కరస్పాండెంట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంజి విండ్సర్ ఇన్‌స్పైర్ ఎడిషన్‌ను విడుదల చేసిన పీపీఎస్ మోటార్స్



**హైదరాబాద్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** : దేశంలో అత్యధికంగా అమ్ముడైన ఈవీ యొక్క పరిమిత ఎడిషన్ అయిన విండ్సర్ ఇన్‌స్పైర్ ఎడిషన్‌ను హైదరాబాద్‌లోని షోరూమ్‌లో ప్రారంభించినట్లు పీపీఎస్ మోటార్స్ ఎండీ రాజీవ్ సంఘ్వి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జెఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వినయ్ రైనా, జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా జోనల్ హెడ్(సౌత్) సౌరవ్ ప్రకాష్, రెండు సంస్థల నుండి ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో పీపీఎస్ మోటార్స్ హైదరాబాద్‌లోని కస్టమర్‌కు మొదటి ఎంజి విండ్సర్ ఇన్‌స్పైర్ ఎడిషన్ వాహనాన్ని డెలివరీ చేసిందని తెలిపారు. ఎంజి విండ్సర్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 40 వేల యూనిట్ల మైలురాయిని దాటిన విండ్సర్‌కు కస్టమర్ల నుండి లభించిన నమ్మకం నుండి ఇన్‌స్పైర్ ఎడిషన్ ఉద్భవించిందని తెలిపారు. కేవలం 300 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేయబడుతున్న ఇన్‌స్పైర్ ఎడిషన్ విండ్సర్ భారతదేశ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఉద్యమాన్ని నడిపిస్తున్న స్ఫూర్తికి చిహ్నం అన్నారు.


## పార్థివ శరీరాల దానం వైద్య విద్యారంగానికి ఉపయోగం

**- శరీర దానాలు చేసినవారి కుటుంబీకులకు ఘన సన్మానం**



**మేడ్చల్, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** వైద్య కళాశాలలకు మృతదేహాల దానం వల్ల వైద్య విద్యలో రాణించే విద్యార్థులకు పరిశోధనలు జరపడం, శరీర అవయవాలపై అవగాహన పెంచుకునేందుకు విస్తృతంగా వీలు కలుగుతుందని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కే.శివరామకృష్ణ అన్నారు. బుధవారం జాతీయ అనాటమీ దినాన్ని ఎల్లంపేటలోని మెడిసిటీ వైద్య కళాశాలలో నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం అనాటమీపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా వైద్య కళాశాలలకు చనిపోయిన వారి కుటుంబ సభ్యుల మృతదేహాలను దానం చేసిన వారి కుటుంబీకులను మెడిసిటీ ఆసుపత్రి నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ మౌనిక మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులు శరీర నిర్మాణం పై పూర్తి స్థాయిలో అనాటమీ పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా వైద్య విద్యకు సంబంధించిన ప్రాథమిక అవగాహన కలిగి ఉంటారని తెలిపారు. శరీర నిర్మాణాన్ని ఖచ్చితత్వంతో తెలుసుకోవడం వల్లనే ఖచ్చితమైన వైద్యాన్ని అందించడానికి వీలవుతుందని ఆమె విద్యార్థులకు వివరించారు. అనంతరం అమ్మ ఐ, ఆర్గాన్, బాడీ డొనేషన్ ప్రమోటర్స్ వ్యవస్థాపకులు గంజి ఈశ్వర లింగం శారద మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా ఈ ఏడాదిలో 223 పార్థివ శరీరాలను వైద్య కళాశాలలకు దానం చేశామన్నారు. వైద్య విద్యలో కీలకపాత్ర పోషిస్తున్న మృతదేహాల కొరత వైద్య కళాశాలలను ఎంతగానో వేధిస్తోందని తెలిపారు. అపోహలను వీడి ప్రజలు శరీర దానం చేసేందుకు మొగ్గు చూపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం 2024%-%25 సంవత్సరానికి చెందిన వైద్య విద్యార్థులు అనాటమీపై తయారుచేసిన పోస్టర్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోయిబిబోతో రాపిడో వన్-స్టాప్ ట్రావెల్ సొల్యూషన్ ప్రారంభం




**హైదరాబాద్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :** గోయిబిబోతో కలసి రాపిడో వన్-స్టాప్ ట్రావెల్ సొల్యూషన్ ప్రారంభించినట్లు రాపిడో సహ వ్యవస్థాపకుడు అరవింద్ సంకా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేక్‌మైట్రిప్ గ్రూప్ సిఇఒ, సహ వ్యవస్థాపకుడు రాజేష్ మాగోవ్, కన్ఫర్మ్ టికెటి, ఇక్సిగో ట్రైన్స్ సిఇఒ దినేష్ కుమార్ కోథా లతో కలసి ఆయన మాట్లాడుతూ రోజువారీ ప్రయాణం నుండి వారాంతపు విహారం వరకూ, రాపిడో భారత దేశంలోని మొబిలిటీ రంగంలో అత్యంత సరసమైన, సౌకర్యవంతమైన వన్-స్టాప్ ట్రావెల్ యాప్‌గా నిలిచిందన్నారు. రాపిడో మొబిలిటీ స్పేస్, గోయిబిబోతో విమానాలు, హెూటళ్ల బుకింగ్‌లను, రెడ్‌బస్‌తో ఇంటర్-సిటీ బస్ బుకింగ్‌లను, కంఫర్మ్ టికెట్ తో రైలు బుకింగ్‌లను కలిపి, భారత దేశంలో మొట్ట మొదటి స్వదేశీ ట్రావెల్ సొల్యూషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ భాగస్వామ్యం లక్ష్యం మెట్రో నగరాలలో మాత్రమే కాకుండా మిగతా ప్రదేశాలు అంతటా మిలియన్ల మంది భారతీయులకు నిరవధిక, సౌకర్యవంతమైన, సులభమైన ప్రయాణానుభవాన్ని అందిస్తుందన్నారు.

## నేడు తాడ్ బంద్ దేవాలయం హుండీ లెక్కింపు

**బోయినపల్లి, అక్టోబర్. 15.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ తాడ్ బంద్ అంజనేయస్వామి దేవస్థాన హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి నరేందర్ బుధవారం తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు సీసీ కెమెరాలు, పోలీసుల నిఘాలో దేవాదాయ అధికారులు సిబ్బంది భక్తుల సమక్షంలో హుండీ లెక్కించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆలయానికి విరాళాలు అందించాలనుకునే భక్తులు కార్యాలయంలో సంప్రదించి రశీదులు పొందాలని, ఇతరులను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా ఆలయ ఈఓ నరేందర్ మీడియాకు వెల్లడించారు.



# బీ సీ రిజర్వేషన్ల పేరుతో ప్రజల మధ్య చిచ్చు

**- రెడ్డి జె ఏ సి సమావేశం లో రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు రాంరెడ్డి వెల్లడి**



**సికింద్రాబాద్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రము స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించడం ద్వారా ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోందని రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు రాంరెడ్డి తీవ్రంగా విమర్శించారు.సికింద్రాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెడ్డి జేఏసీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం రాజకీయ పార్టీలు ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్ వేయడం వల్ల తాము బీసీలకు వ్యతిరేకమని జరుగుతున్న ప్రచారం తప్పుడు అని రాంరెడ్డి ఖండించారు."బీసీ కులాలకు మేమెప్పుడూ వ్యతిరేకం కాదని, రాజ్యాంగబద్ధంగా, చట్టపరంగా నిర్ణయాలు తీసుకోవాలని మాత్రమే కోరుతున్నాం అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు కనువిప్పు కలిగించాలనే ఉద్దేశ్యంతోనే కోర్టును ఆశ్రయించామని తెలిపారు. మహారాష్ట్రలో రాజ్యాంగ విరుద్ధంగా జరిగిన ఎన్నికల వల్ల ప్రజలు నష్టపోయారని గుర్తుచేస్తూ, సుప్రీంకోర్టు తీర్పులను గౌరవిస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోసం మేము కట్టుబడి ఉన్నాం" అని రాంరెడ్డి అన్నారు. కార్యక్రమంలో రెడ్డీ కులస్తులు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలను ఎండ గడుతున్న బీఆర్ఎస్ నాయకులూ ..





**బోయిన్ పల్లి, అక్టోబర్. 15. (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండ గడుతు బీఆర్ఎస్ నాయకులూ ఇంటింటి ప్రచారం చేస్తున్నట్లు ఓల్డ్ బోయినపల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ తెలిపారు .జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల నేపథ్యంలో, ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్‌గా ఉన్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌చార్జీలు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ లు బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు ముద్దం నర్సింహా యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డలోని నేతాజీ నగర్, నటరాజ్ నగర్, సుల్తాన్ నగర్, సౌత్ శంకర్ లాల్ నగర్ ప్రాంతాల్లో స్థానిక నాయకులు, మహిళా నాయకురాళ్ల తో కలిసి ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రజలపై చేసిన మోసాలను వివరిస్తూ, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ సీనియర్ నాయకులు , ఓల్డ్ బోయినపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులూ, కర్రె జంగయ్య, దినేష్ , మేకల హరినాథ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో పార్కు ఆక్రమణలపై హైడ్రా కొరడా

**-పోలీసులు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు**

**-19,878 గజాల పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా**

**- కబ్జాల చెర నుంచి 139 కోట్ల విలువైన భూమికి విముక్తి**

**-పార్కు స్థలాలకు ఫినిషింగ్ వేసి హైడ్రా అధికారులు స్వాధీనం**









**రాజేంద్రనగర్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో పార్కు అక్రమంలో హైడ్రా కొరడా ఝులిపించింది.బుధవారం రాజేంద్రనగర్ మండలం బద్వేల్ - ఉప్పరపల్లి గ్రామాల్లో జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2, లలో ఆక్రమణలకు గురైన 4 పార్కులకు హైడ్రా అధికారులు భారీ పోలీసు బందోబస్తు వద్ద కూల్చి వేశారు.కబ్జా రాయళ్ల నుండి పార్కును విముక్తి కల్పించింది. 19,878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ. 139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ %× ౘ××% పేరుతో హుడా అప్రూవల్ తో ఏర్పాటు చేసిన జనచైతన్య లేఔట్ లో పార్కులు కబ్జాకు గురి అవుతున్నాయని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జాలు జరిగినట్టు హైడ్రా నిర్ధారించింది. ఈ మేరకు బుధవారం కబ్జాలను తొలగించింది. ప్రహరీలు నిర్మించుకొని వేసిన షెడ్డులను , రూమ్ లను హైడ్రా తొలగించింది. 3 వేలు, వెయ్యి గజాలు, అయిదు వందల గజాల చొప్పున ఆక్రమించి నిర్మించిన షెడ్డులను నేలమట్టం చేసింది. ఆక్రమణల తొలగింపు తర్వాత వెను వెంటనే ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టి హైడ్రా స్వాధీనం చేసుకున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత..

**- బాధిత కుటుంబం సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి**



**బోయినపల్లి .అక్టోబర్ .15 . (ప్రజా జ్యోతి ):** సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బోయినపల్లి లోని ఓ కుటుంబానికి చెందిన వారికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి సాయమందించారు. బోయినపల్లి కంసారి బజార్ కు చెందిన బోయిన స్వప్న కు అరవై వేల రూపాయలు మెడ్చల ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారం తో ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం మంజూరు అయింది. ఈ నేపథ్యం లో బోయినపల్లి బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి బుధవారం బాధితురాలి భర్తకు అందచేశారు. కార్యక్రమంలో విజయ్ , నర్సింగ్ రావు , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవుపల్లి డివిజన్‌లో పెండింగ్ లో అభివృద్ధి పనులన్నింటినీ త్వరగా పూర్తి చేయాలి

**- ప్రజలకు మౌలిక వసతుల కల్పించడమే లక్ష్యం**

**- మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**- మైలార్దేవుపల్లి డివిజన్‌లో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** మైలార్దేవుపల్లి డివిజన్‌లో పెండింగ్ లో అభివృద్ధి పనులన్నింటినీ త్వరగా పూర్తి చేయాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్, లక్ష్మీ గూడ, బృందావన్ కాలనీ, సాయిబాబా నగర్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బుధవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించి నూతన భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పైప్ లను పనులు, పెండింగ్ లో ఉన్న పలు సిసి రోడ్డు పనులను, అదే విధంగా భూగర్భ డ్రైనేజ్ పైపులైన్ వ్యవస్థ పనులను దాంతో పాటు బృందావన్ కాలనీ లోని పుల్లిగుట్ట నాలా పనులను పర్యవేక్షిస్తూ పనులను విలు అయినంత త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పన ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల శాశ్వత పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటారని కార్పొరేటర్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు పాండు యాదవ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్, నాయకులు హనుమంత్ రెడ్డి,ఆడికే శివ,ధనరాజ్, సతీష్,రంజిత్ సింగ్, రజనీకాంత్, శ్రీకాంత్ రెడ్డి, అనిల్, రాజు, శంకర్ రెడ్డి, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.



# అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

### నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంచిరేవులలో ఘటన

**రాజేంద్రనగర్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంచిరేవులలో చోటు చేసుకుంది.నార్సింగి సిఐ హరికృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంచిరేవుల గోపాలస్వామి దేవాలయం సమీపంలో ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని సమాచారం రావడంతో వెంటనే అక్కడికి చేరుకొని మృతుడి వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించగా గోల్కొండ మండలం రాందేవ్ గూడా గ్రామానికి చెందిన రాములు (55) గా గుర్తించడం జరిగింది వెంటనే అతని భార్య ఉమా రాణి కి సమాచారం ఇవ్వడంతో ఆమెను విచారించగా తన భర్త ఎలక్ట్రికల్ కాంట్రాక్టు పని చేసేవాడని గత కొన్ని రోజులుగా అప్పులు ఎక్కువ కావడంతో మానసిక ఆందోళనకు గురి అయ్యాడని అన్నారు. దీనివల్లనే బుధవారం ఉదయం ఇంట్లో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయాడు అన్నారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మాని ఆసుపత్రికి తరలించడం జరిగింది అన్నారు.

## కంటోన్మెంట్ సీఈఓ కు వినతిపత్రం అందజేసిన మాజీ మార్కెట్ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్..





**బోయిన్ పల్లి, అక్టోబర్ 15. (ప్రజాజ్యోతి):**కంటోన్మెంట్ సీఈఓ మాధుకర్ నాయిక్ ని మర్యాదపూర్వకంగా కలిసి, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్ శ్రీనివాస్ బుధవారం రసూల్ పూర్ వార్డ్ నెం.2 నాలా వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి వినతిపత్రం సమర్పించారు.శ్రీలంక బస్తీ నుండి పట్నీ నాలా వరకు వర్షాకాలంలో నాలా పొంగి పొర్లడంతో పలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఆ ప్రాంతంలో వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మించాలంటూ అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ , టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పానస సంతోష్, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్ , దేవెల్లపల్లి శ్రీనివాస్ , నర్సింహ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో 19వ వార్షిక రాజీవ్ గాంధీ స్మారక క్రీడా సమ్మేళనం

### - క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం

**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ తరపున రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో, ఐడీపీఎల్ వద్ద 19వ వార్షిక రాజీవ్ గాంధీ స్మారక క్రీడా సమ్మేళనం బహుమతి పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూన రాఘవేంద్ర గౌడ్, మాజీ ఆంధ్రప్రదేశ్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో ఎన్ఎస్ కేకే కళాశాల మొదటి బహుమతిని, విద్యా కళాశాల రెండవ బహుమతిని,ఎస్ ఆర్ జూనియర్ కళాశాల మూడవ బహుమతిని గెలుచుకున్నాయి. విజేతలకు రూ.5,000 నగదు బహుమతులు అందజే యబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తిని పెంపొందించేందు కు, శారీరక, మానసిక దృఢత్వాన్ని అభివృద్ధి చేసేందుకు, ప్రతి సంవత్సరం ఇలాంటి క్రీడా సమ్మేళనాలను నిర్వహిస్తున్నందుకు గొల్ల జాన్ ని ప్రముఖులు అభినంది ంచారు.అనేక మంది ఉత్సాహభరితమైన విద్యార్థులు ఈ వేడుకలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ బిల్లా, యువజన కాంగ్రెస్ నాయకుడు శివ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సాయి కిరణ్, హరీష్, సాద్విక్ పాల్గొన్నారు.



# బీసీలకు తక్షణమే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

### బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య

### బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శంషాబాద్ లో నిరసన, ర్యాలీ



**రాజేంద్రనగర్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** బీసీలకు తక్షణమే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య డిమాండ్ చేశారు.బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జీవో నెంబర్ 9ను అమలు పరచాలని బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నిరసన, ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అందరు కలిసి 62% ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 42 శాతానికి స్థానిక ఎన్నికలలో అభ్యర్థులు ఖరారు చేసిన తర్వాత బీసీల కడుపు కొట్టేలా అగ్రకులాలు అవలంబిస్తున్నాయి అని అన్నారు. వాటిని తిప్పి కొట్టడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18 వ తారీఖున పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం రాస్తారోకో నిర్వహించడం జరుగుతదిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకువెళ్లి బీసీలకు రావాల్సిన వాటాను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ ర్యాలీ కార్యక్రమంలో సీనియర్ సిపిఐ పార్టీ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య,రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి, జంగయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ప్రభు లింగం, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి, రియాజ్, నీలమ్మ, సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి, జిల్లా సమితి సభ్యులు ఆనంద్ గౌడ్, నీలమ్మ, రమావత్, సక్రు నాయక్, కమలమ్మ, యాదమ్మ, మంజుల, చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి, గండిపేట్ మండల కార్యదర్శి మల్లేష్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సురేష్, శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్, బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు, జంగయ్య , రాములు, చంద్రయ్య, ఆనంద్, శంకరయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### - ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్
### - పెండింగ్ బకాయిల కోసం ఆర్డీవో కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా



**చేవెళ్ల అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):**పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పెండింగ్ బకాయిల కోసం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యుడు మాల చందు ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ... ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజుల కోసం ప్రైవేట్ యాజమాన్యాలు బలవంతపు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు. పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోతే సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ డీటీ రాజశేఖర్ కు పెండింగ్ బకాయిల విడుదల కోసం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు యశ్వంత్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఇర్ఫాన్ శ్రీశైలం, మనీ, విష్ణు రిషి గౌడ్, వేణు, శివ, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పిఎసి చైర్మన్ గాంధీ జన్మదిన సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ జన్మదిన సందర్భంగా పారిశుధ్య కార్మిక మహిళలకు చీరలను పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండపూర్ డివిజన్ లోని మార్థండనగర్ లో స్థానిక నాయకులు పీ శ్రీనివాస్ చౌదరి,రంజినికాంత్ కట్ల, శ్రీనివాస్, బాలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ జన్మదిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి శేరిలింగం పల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఏర్పాటుచేసిన బర్త్డేకేక్ ను కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. వీరితో పాటుగా ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, చాంద్ పాషా పాల్గొన్నారు.అనంతరం పారిశుధ్య కార్మిక మహిళలకు చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజలకు సేవలు చేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఖాదర్,శారద, లక్ష్మి, మధు, సంపత్, సుశీల,గౌతమ్ యాదవ్, సాయి, భరత్ పటేల్,సాయికుమార్ చారీ, సుబ్బారెడ్డి కాలనీవాసులు,కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాగంటి సునీత గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## -కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గెలుపుకోసం కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్వర్గీయ మాగంటి గోపీనాథ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, పేదలకు బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచారని తెలిపారు. ఉప ఎన్నికలో బి ఆర్ ఎస్ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను మోసగించారని, కాంగ్రెస్ ఓటమితోనే వారికి కనువిప్పు కలుగుతుందని చెప్పారు. ఉప ఎన్నికలో ప్రచారం ముమ్మరంగా చేయాలని సూచించారు.

# భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం

## - అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి) :**శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి, మిస్సైల్ మ్యాన్ గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి డాక్టర్ ఆవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం అని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం అని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, బి.వెంకటేష్, కరీమ్, నజీర్, షౌకత్ అలీ మున్నా, పెద్ద ఖాజా, చిన్న ఖాజా, గౌస్, యాజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత పరిస్థితుల్లో శారీరక ధ్రుడత్వాన్ని పెంచుకోవాలి

## - సిఐ సుబ్బారావు, యూవ భారత్ సభ్యులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేర యువభారత్ సభ్యులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ సుబ్బారావు హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ యువత క్రీడలతో శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలని అన్నారు. యువతను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న మేరా యువభారత్ సభ్యులను అభినందిస్తున్నాం అన్నారు. అలాగే కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా బంగారు భవిష్యత్తును నిర్మించుకొనుటకు క్రీడా మైదానాలలో, గ్రంథాలయాలలో, విద్యాలయాలలో ఎక్కువ సమయం గడపాలి అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చందన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో అమ్మాయిలు కూడా క్రీడలపై మక్కువ పెంచుకొని క్రీడారంగంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, యువజన సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ఇచ్చిన విరాళాలతో మరమ్మత్తులు

## - ఆలయ చైర్మన్ డి చందర్ వెల్లడి

**సికింద్రాబాద్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)**: నామాలగుండు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం లో వర్షపు నీటితో ఏర్పడిన పై కప్పు లీకేజీ తో పాటు అనేక మరమ్మత్తుల పనులు దాతలు ఇచ్చిన విరాళంతో పూర్తి చేసాము ఆలయ చైర్మన్ డి చందర్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు ఆరు లక్షల ఇరవై వేల రూపాయల విరాళాలు అందించినట్లు ఆయన అన్నారు. భక్తుల విరాళాల ద్వారా ఆలయంలో ప్రధాన స్లాబ్, పై భాగం, ఇతర నిర్మాణ భాగాల్లో మరమ్మత్తులు, భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి ఖర్చు చేస్తున్నట్టు వెల్లడించారు . ఈ పనుల ద్వారా ఆలయం వచ్చే భక్తుల కు దేవాలయం ఆకర్షణీయంగా, భద్రంగా మారిందని చైర్మన్ డి. చందర్ తెలిపారు.



# ఘనంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** :పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జన్మదిన వేడుకలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య అట్టహాసంగా జరిగాయి. వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనంపల్లి పురం రెడ్డి మాట్లాడుతూ ప్రజల మనిషి బడుగు, బలహీన వర్గాల నాయకుడు, పేద ప్రజలు ఆశాజ్యోతి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొని కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారత వైజ్ఞానిక రంగంలో ఎన్నో కీలకమైన మార్పులు తెచ్చింది ఏపీజే అబ్దుల్ కలాం

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :**భారతదేశ వైజ్ఞానిక రంగంలో ఎన్నో కీలకమైన మార్పులు తెచ్చి దేశం గర్వించదగ్గ వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం కాలనీ డివిజన్ పరిధిలో గల ఎల్లమ్మబండ గుడ్ విల్ చౌరస్తా సమీపంలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వైజ్ఞానిక బలమిచ్చిన మిస్సైల్ మ్యాన్', శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ స్వామి, ఎస్.కే ఖాజా, జనార్దన్, కరీం, సురభి రమేష్ రావు, గౌస్, నాగేశ్వర్ రావు, ఇంతియాజ్, నర్సింహ, జెసిబి గౌస్, వీరేష్, ఫైరోస్, సురేష్, లతీఫ్, భాస్కర్, అక్బర్, వెంకటేష్, లక్ష్మి, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ముందడుగు వనస్థలిపురం

## - కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం డివిజన్ లో న్యూ వెంకటరమణ కాలనీలో కొత్తగా సిసి రోడ్ మంజూరైన సందర్భంగా న్యూ వెంకటరమణ కాలనీ సభ్యులు అందరూ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు రాగుల వెంకటేశ ్వరర్ రెడ్డి 41 లక్షల రూపాయల అధిక నిధులతోనూ సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిర్వహించినారు ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు వనస్థలిపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు భాను రమేష్ మల్ రెడ్డి నర్సిరెడ్డి ఇంద్రా రెడ్డి గారుఅమర్నాథ్ రెడ్డి .అంజయ్య రాజప్ప జగదీష్ రెడ్డి గారు క్రిస్టియన్ కాలనీ హరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# సామాజిక సేవలో యువత ముందుండాలి



**శామీర్ పేట్, అక్టోబర్ 15,(ప్రజాజ్యోతి)**సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని శామీర్ పేట్ ఎస్సై లు దశరథ్,శశిధర్ రెడ్డి లు పేర్కొన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీలో నీమజీద్‌పూర్ లో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నిర్వహించిన ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం బుధవారంతో విజయవంతంగా పూర్తయింది.ఈ సందర్భంగా ముగింపు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై లు దశరథ్,శశివర్ధన్ రెడ్డి లు విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవా కార్యక్రమాలను అభినందించారు.యువత సమాజ సేవలో భాగస్వాములుగా ఉండాలని ప్రేరేపించారు.ఏడు రోజులపాటు వాలంటీర్లు గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, మొక్కల నాటడం, ఆరోగ్య శిబిరం, బాలికా దినోత్సవ కార్యక్రమాలు మరియు ఇంటింటికీ సర్వే వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శిబిరంలో చురుకుగా పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాళ్ళ ఇంటర్ లకు సర్టిఫికెట్లు, షీల్డ్ అందజేశారు.శిబిరం విజయవంతంగా ముగియడంతో గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కే అనిత, పిడి హైమావతి, ఎన్ఎస్ఎస్ సభ్యురాలు ధనవేని తదితరులు పాల్గొన్నారు.

# పద్మనగర్‌లో ఎస్‌పీఆర్ హెూమ్స్ నూతన కార్యాలయం ప్రారంభం

**10 ఏళ్ల విజయ ప్రస్థానంలో మరో మైలురాయి సంస్థ ఛైర్మన్ సరిత**

**ప్రారంభించిన కార్పొరేటర్లు, వ్యాపారవేత్తలు**



**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :**నగరంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగ సంస్థ ఎస్‌పీఆర్ హెూమ్స్ తన నూతన కార్యాలయాన్ని పద్మనగర్ ఫేజ్-2లో ఘనంగా ప్రారంభించారు. ఈ సంస్థ నిర్మాణ రంగంలో 10 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం సంస్థకు ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. గత దశాబ్దం కాలంగా గృహ నిర్మాణ రంగంలో అనేక విజయవంతమైన ప్రాజెక్టులను పూర్తి చేసిన ఎస్‌పీఆర్ హెూమ్స్, వినియోగదారుల విశ్వాసాన్ని పొందడమే కాకుండా నాణ్యత, సమయపాలన, నూతన ఆవిష్కరణలకు ప్రతీకగా ఎదిగింది. ఈ విజయయాత్రలో భాగంగా వ్యాపార విస్తరణ దిశగా కొత్త కార్యాలయం ప్రారంభించడం సంస్థ అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటును తెలియజేస్తోంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 129వ డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, 130వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, 126వ డివిజన్ కార్పొరేటర్ కె. జగన్ హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం దీపప్రజ్వలన చేసిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ ఎస్.పీ.ఆర్ హెూమ్స్ ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడుతూ, గృహ కలలను నెరవేర్చడంలో విశ్వసనీయ సంస్థగా నిలిచిందని, నాణ్యమైన నిర్మాణం, సమయపాలన సంస్థకు ప్రత్యేక గుర్తింపు తెచ్చాయని అన్నారు. ఇలాంటి సంస్థలు నగర ఆర్థికాభివృద్ధికి బలం కల్పిస్తాయి" అని అన్నారు.సంస్థ చైర్మన్ శ్రీమతి సరిత మాట్లాడుతూ గత 15 ఏళ్లలో మా ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకంగా సాగింది. ప్రతి ప్రాజెక్టులో కస్టమర్ సంతృప్తి మా ప్రధాన ధ్యేయమని, ఈ కొత్త కార్యాలయం ద్వారా మేము మరింత సమర్థవంతంగా, వేగంగా కస్టమర్లకు సేవలందించగలుగుతాము. కొత్త ప్రాజెక్టులతో త్వరలో ముందుకు రానున్నాం" అని తెలిపారు. అనంతరం అతిథులకు శాలువాలతో సత్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం సంజీవ్, ఈ. శ్రీనివాస్, ఎం. రమణ, బ్రిజేష్ కుమార్ మిశ్రా, విజయ్ రామ్ రెడ్డి, గడ్డం అరవింద్, మహి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# జాతీయ విద్యార్థి దినోత్సవము

**- ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి**





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ లో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ ఏ. పి. జె. అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. బసవలింగంగారు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య ఎస్. సుధాకర్ బాబు (హెచ్ సి యు మానవ వనరుల విభాగాధిపతి) మాట్లాడుతూ...భారతరత్న అబ్దుల్ కలాం జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటునాన్నము.అందుకు కారణం విద్య పట్ల ఆయనకు ఉన్న లోతైన నిబద్ధత విద్యార్థులతో ఆయనకు ఉన్న అనుబంధం. సమాజంలో విద్యార్థుల ప్రాముఖ్యతను తెలియజేసే ందుకు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని జరుపుకుంటున్నము అని అన్నారు.భారతదేశ 11వ రాష్ట్రపతిగా,భారత అంతరిక్ష,సైనిక పరిశోధనల పురోగతికి గణనీయమైన కృషి చేసిన అత్యుత్తమ విద్యా వేత్తలలో కలాంగారు ఒకరు. భారతదేశ అణు సామర్థ్యాలకు ఆయన విశేషమైన కృషి చేశారు. అని అన్నారు. ఆయన డిఆర్ డిఓ అధిపతిగా, అలాగే ఐ ఎస్ ఆర్ ఓ లో కూడా పనిచేశారు. ఫోక్రన్ అణు పరీక్షలలో కీలకపాత్ర పోషించారు. ఆయన శాస్త్రీయ విజయాలకు మించి విద్య అవిష్కరణ,జాతీయ అభివృద్ధి కోసం కృషి చేసి యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచారు. ఆయన సరళత,దార్శనికత,ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతలే ఆయనను దేశ చరిత్రలో ప్రియమైన అధ్యక్షునిగా చేశాయి.ఆయన నడవడిక మన అందరికి ఆచరణీయం.ఆయన బాలిస్టిక్ క్షిపణులను,లాంఛ్ వెహికల్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంతో విశేషమైన కృషి సల్పారు.అందుకనే ఆయనకు మిసైల్ మాన్ (క్షిపణి కర్త) అనే పేరు వచ్చింది.ప్రపంచ గగన వీధులలో భారత కీర్తి పతాకాన్ని యినుమడింపజేసిన గొప్ప అంతరిక్ష శాస్త్రవేత్త అని కొనియాడారు.ఆయన భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపడానికి విజన్ 2020ని రూపొందించిన గొప్ప దార్శనికుడు.లక్ష్య సాధనలో సాంకేతికత, విద్యా మరియు స్థిరమైన అభివృద్ధి మొదలైన వాటి విలువను నొక్కి చెప్పారు.ఆయన గొప్ప మానవతావాది.వికలాంగులకు కృత్రిమ అవయవాల రూపకల్పన, అలాగే గుండె జబ్బుల వారికి అవసరమైన స్టంట్లు సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా స్టంట్ల తయారీలో కీలకపాత్ర పోషించారు.ఆయన అందించిన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్నతో సత్కరించడం జరిగింది.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక విశ్వవిద్యాలయాలు ఆయనను డాక్టరేట్లు మరియు బిరుదులతో సత్కరించడం జరిగింది. అని తెలిపారు.ఆయన జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ అని కొనియాడారు.ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో విలువలతో కూడిన గుణాత్మక విద్యను అభ్యసించడం ద్వారా అది దేశ భవిష్యత్తును మార్చగలదు. విద్య తోటే సంస్కారం అలవడుతుంది. అందుకు ఏకాగ్రత, పట్టుదల,కృషి మొదలైన వాటితో పాటు విద్యా రంగంలో వస్తున్న అనేక మార్పులకు అనుగుణంగా నూతన సాంకేతికతలో ప్రావీణ్యతలను సంపాదించుకోవాలి. అలాగే మద్యపానము ,ధూమపానము,మాదకద్రవ్యాల వినియోగం వంటి చెడు అలవాట్లకు దూరముగా ఉండటం,సమయాన్ని వృధా చేసే సోషల్ మీడియాకు దూరంగా ఉండటం చాలా మంచిది. అంతే కాకుండా నిత్యము వ్యాయామము, మెడిటేషన్,యోగా చేయడం, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు,ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ,ప్రపంచ విద్యార్థులకు ధీటుగా రాణించి అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవడానికై కలలు కని వాటి సాకారానికై కృషి చేసి,దేశాభివృద్ధిలో పాలు పంచుకొని మన దేశ కీర్తి ప్రతిష్టలను యినుమడింప చేయాలి.భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి.చేతి వ్రాత బాగుండాలి. నిత్యము పుస్తక పఠనము చేయాలి.విద్య తోటే జ్ఞానము,ధైర్యము కలుగుతాయి. అప్పుడే మనం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడి విజయం సాధించగలుగుతాము. అదే మనము కలాం కి అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, నరోత్తమ రెడ్డి,చంద్ర శేఖర్,మంగ,రోజమ్మ విద్యార్థిని, విద్యార్థులు,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు, శివరామకృష్ణ,విష్ణుప్రసాద్, జనార్ధన్,పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీని రద్దు చేయాలి



**ఐఎన్టీయూసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సాయిరెడ్డి**

**సిహెచ్సి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సందర్శన, సమావేశం**

**జీతాల్లో భారీ కోత విధిస్తూ పొట్ట కొడుతున్న ఏజెన్సీ**

**అన్యాయం జరిగితే సహించేది లేదు**

**జరుగుతున్న అక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం**

**యాచారం, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం అందజేస్తున్న జీతభత్యాల్లో ఉద్యోగుల పొట్ట కొడుతున్న ఏజెన్సీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎంప్లాయిస్ మెడికల్, పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ వన్ ఐఎన్టియుసి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి మాట్లాడారు. ఉద్యోగులకు ప్రభుత్వం అందజేస్తున్న జీతాలు ఇవ్వకుండా జీతభత్యాలలో భారీ కోతలు విధిస్తూ పొట్ట కొడుతున్నట్లు ఉద్యోగులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఈ విషయమై సంబంధిత ఏజెన్సీ అన్యాయం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని ఉద్యోగులు, కార్మికులు చెప్పారన్నారు. వారికి అన్యాయం తలపెడితే సహించేది లేదన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న సంబంధిత ఏజెన్సీని రద్దు చేసి కొత్త ఏజెన్సీకి అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కరణం సత్యనారాయణ, మల్లయ్య తదితరులు ఉన్నారు.

# ఆన్లైన్ గేమ్స్ కు బానిసైన ఓ యువకుడు

## ఆడోద్దని తండ్రి మందలించినందుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఆశిష్




**బాలానగర్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :** ఆన్లైన్ గేమ్స్ కు బానిసై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ డివిజన్ పరిధిలో గల ఫిరోజ్ గూడ పూల్ బాగ్ కాలనీలో నివాసం ఉండే వంగరి శ్రీనివాస్ (50), ఓ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శ్రీనివాస్ కుమారుడు ఆశిష్ (22) చదువుకుంటున్నాడు. కాగా బెట్టింగ్ యాప్ లలో డబ్బు పెట్టి ఆన్లైన్ గేమ్స్ ఆడటానికి బానిస అయ్యాడు. గతంలో కూడా ఆన్లైన్ గేమ్స్ ఆడి తెలిసిన వారి దగ్గర అప్పులు చేశాడని, అది తెలుసుకున్న తండ్రి వారందరికీ అప్పులు చెల్లించి ఇకపై ఆడొద్దని హెచ్చరించాడు. తిరిగి మరల ఆడుతున్నాడని తెలుసుకున్న తండ్రి శ్రీనివాస్ కుమారుడు ఆశిష్ ను మందలించాడు. బుధవారం ఉదయం 11 గంటలకు తన కుమారుడు తన మిత్రుడైన మణికంఠ ఇంటి ముందు నిలబడి ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఇంటి లోపటికి వెళ్లి ఎవరి లేని సమయంలో ఫ్యాను కొక్కానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన తండ్రి శ్రీనివాస్ ఇంటిలోపడికి వెళ్లి చూడగా ఫ్యాన్ కొక్కానికి వేలాడుతున్నాడు. వెంటనే కిందికి దించిన తన తండ్రి చికిత్స నిమిత్తం సమీపంలోని బిబిఆర్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. తన తండ్రి శ్రీనివాస్ పిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

# వరలక్ష్మి మెడికల్ షాప్ ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దం..



**బోయిన్ పల్లి,అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ పరిధిలోని హస్మత్ పెట్ లైన్స్ టౌన్ కాలనీలో బుధవారం నూతన వరలక్ష్మి మెడికల్ షాప్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై షాప్‌ను ప్రారంభించారు. షాపు యజమాని శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించిన ముద్దం నరసింహ యాదవ్ , స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండే మెడికల్ సేవలు అందించాలని యజమానులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కుతాడి రవికుమార్, డాక్టర్ అక్షయ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, బుర్ర యాదగిరి, మేకల హరినాథ్, మోహన్ ముదిరాజ్, మా మహేష్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# కంపు వలయంలో చెంగిచెర్ల

**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల గ్రామంలోని మేకల మండి నుండి ప్రతిరోజు దుర్వాసన వెదజల్లడంతో బుధవారం చెంగిచెర్ల గ్రామ నాయకులు ఉదయం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మేకల మండిలో ఎముకల ద్వారా నూనె ఉత్పత్తి, చర్మాలు వ్యర్థాలు స్టోరేజ్ చేయడం వల్ల చాలా విపరీతంగా దుర్వాసన రావడంతో గ్రామంలో చిన్న పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు వ్యాధులు వ్యాపించడంతోపాటు దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయి. గ్రామ నాయకులు కొత్త చందర్ గౌడ్ నేతృత్వంలో మేకల మండి లో పర్యటించి అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ మూడు రోజులలో దుర్వసన రాకుండా చెర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేని యెడల ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చే ఈ జంతుల వ్యర్థ పదార్థాలా ఫ్యాక్టరీని గ్రామ ప్రజలతో కలిసి ధ్వంసం చేస్తాం అని గట్టిగ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల మాజీ గ్రామ పంచాయతీ సభ్యులు కుర్రి శివశంకర్, కొత్త ప్రభాకర్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న , కొత్త సుశాంత్ గణేష్ నాయక్ , ఉమేష్



చారీ, బందారు సాయి,లింగస్వామి,కట్ట జగన్ సోమేష్, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

- సిఐ నందీశ్వర్ రెడ్డి
- మోడల్ స్కూల్లో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన



**యాచారం, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** డ్రగ్స్ నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావడం వల్లే డ్రగ్స్ మహమ్మారి నిర్మూలన సాధ్యమవుతుందని సిఐ నందీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం గున్గల్ మోడల్ స్కూల్లో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకంతో నేటి యువత పెడదోవ పడుతుందని తద్వారా నేరాలకు పాల్పడుతూ తమ జీవితాలను అర్థాంతరంగా నాశనం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ వాడకంతో యువత తమ భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడడంతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ఈ క్రమంలో కుటుంబ, వ్యక్తిగత భవిష్యత్తు ప్రమాదానికి దారితీస్తుందన్నారు. ప్రాణాంతక డ్రగ్స్ వాడకం పై విద్యావంతులంతా అవగాహన కల్పించాలని కోరారు. యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టాలని డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి పోలీసులకు సహకరించాలని చెప్పారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీని భగ్నం చేసిన ఎ స్ వోటీ పోలీసులు

**అమ్మాయిలు డ్యాన్సర్లు చట్ట విరుద్ధమన్న పోలీసులు**
**డైల్ 100 ఫిర్యాదు మేరకు రంగంలో కి దిగిన ఎస్ఓటి పోలీసులు**
**పార్టీ లో లిక్కర్ తో పాటు 20 మంది అమ్మాయిలను అదుపులో కి తీసుకున్న పోలీసులు**
**పార్టీ లో లిక్కర్ తో పాటు అమ్మాయి లను ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ కంపెనీ యజమాని**





**మహేశ్వరం, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి)**మహేశ్వరం మండల కేంద్రం గట్టుపల్లి గ్రామంలో కెసిఆర్ ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీని ఎస్ఓటి పోలీసులు భగ్నం చేశారు.మహేశ్వరం మండలం గట్టుపల్లి లోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో నిర్వహిస్తున్న రేవ్ పార్టీని ఎ స్ వో టీ పోలీసులు మంగళవారం రాత్రి భగ్నం చేశారు. కెసిఆర్ రిసార్ట్లో 56 మంది డీలర్లు మద్యం పర్మిషన్ లేకుండా మద్యం పార్టీ నిర్వహిస్తున్న డీలర్లు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఓటి పోలీసులు ఏకకాలంలో దాడి చేశారు నిర్వాహకులను అదుపులోకి తీసుకొని మద్యం బాటులను సీజ్ చేశారు.సీడ్స్ కంపెనీకి సంబంధించిన పలువురు ఉద్యోగులు, డీలర్లు కెసిఆర్ ఫామ్ హౌస్ లో పార్టీ ఏర్పాటు చేసుకున్నారు. భారీ సౌండ్ సిస్టంతో ఆ ప్రాంతమంతా హోరెత్తిపోవడంతో 100 నెంబర్ కు డయల్ చేశారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళలను, ఉద్యోగులను అదుపులో తీసుకున్నారు. ఈ రేవ్ పార్టీలో 14 మంది మహిళలు, 50 మంది ఉద్యోగులు, డీలర్లు పాల్గొన్నారు. అనుమతి లేకుండా మహిళలను, డీజే లతో డాన్సులు చేస్తూ ఇతరులకు విఘాతం కల్పించడంతో మహిళలు ఉద్యోగులను అదుపులోకి తీసుకొని నిర్వాహకులు, యాజమాన్యంపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.కేసు నమోదు చేసుకున్న మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# లక్ష్మీమాత ఫోటోగల టపాసులు అమ్మితే చర్యలు తీసుకోవాలి

## బజరంగ్ దళ్,గోరక్షదళ్ కందుమూరి నరేందర్ రెడ్డి



**మొయినాబాద్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి ) :** వచ్చే దీపావళి పండుగ రోజు లక్ష్మీమాత ఫోటోగల టపాసులను అమ్మకాలు చేస్తే తప్పక చర్యలు తీసుకోవాలని బజరంగ్ దళ్,గోరక్షదళ్ కందుమూరి నరేందర్ రెడ్డి పోలీస్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టపాకాయాల దుకాణాదారులు ఎవరైనా లక్ష్మీమాత టపాసులను అమ్మినట్లు సమాచారం అందితే తప్పకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా అమ్మినట్లు కనబడితే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని కోరారు.


# కారును ఢీ కొట్టిన లారీ

## తప్పిన పెను ప్రమాదం




**మొయినాబాద్ :అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** డివైడర్ నుంచి మలుపు తీసుకొని వెళ్తున్న కారు వెనుక నుంచి లారీ ఢీ కొట్టింది, అజిత్ నగర్ పాత చౌరస్తాలో ఈ సంఘటన జరిగింది, మొయినాబాద్ నుంచి హైదరాబాద్ కి వెళ్తున్న కారు పాత అజీజ్ నగర్ చౌరస్తా నుంచి మలుపు తీసుకొని అజిత్ నగర్ గ్రామంలోకి వెళ్తున్న కారు, హైదరాబాద్ నుంచి మొయినాబాద్ కి వెళుతున్న లారీ ఒక్కసారిగా వేనుక నుంచి కారును ఢీ కొట్టింది, ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు, ఈ ప్రమాదంలో కారు వెనుక భాగం నుజ్జు అయింది, ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై ట్రాఫిక్ నిలవకుండా రోడ్డుపై నుంచి కారును లారీని తొలగించారు, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ని క్లియర్ చేశారు,

# బోయిన్‌పల్లి లో మహిళ అదృశ్యం...



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం, ఓల్డ్ బోయిన్‌పల్లి ఎంఎంఆర్ గార్డెన్స్‌లో నివసించే తుమ్మల తిరోథామా (50), భర్త లేట్ తుమ్మల సాంబయ్య, ఈనెల 10వ తేదీ నుండి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం, అదే రోజు ఉదయం 10 గంటల సమయంలో ఆమె కుమార్తె పూజ చేస్తుండగా, మాట్లాడలేని తుమ్మల తిరోథామా ను ఇంటి వద్ద ఉన్న పూల దుకాణంలో కూర్చోవాలని చెప్పింది. అనంతరం పూజ పూర్తయిన తర్వాత తల్లి కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికారు.తన సోదరుడు తెలిపిన ప్రకారం, తుమ్మల తిరోథామా షాపుకి వెళ్లి తిరిగి రాలేదని, తరువాత పక్కవారు సుమారు మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో ఆమె ఒక బ్యాగ్ తీసుకుని ఇంటి వద్ద నుండి బయటకు వెళ్లినట్లు తెలిపారని కుటుంబ సభ్యులు వివరించారు.ప్రాంతమంతా వెతికినా ఆమె జాడ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు బుధవారం బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# బిసి బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించాలి

### -ఈనెల 18న తలపెట్టిన బిసి బందుకు టిజేఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుంది

### -టిజెఎస్ తాండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు సోమశేఖర్



**తాండూరు అక్టోబర్ 15 ప్రజా జ్యోతి :-** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 42 శాతం బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని తాండూర్ నియోజకవర్గ టీజేఎస్ ఇన్చార్జి సోమశేఖర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం కోసం తీసుకొచ్చిన చట్టానికి ఆటకం కలిగించిన కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా ఈనెల 18న రాష్ట్ర బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగిందని చెప్పారు. దీంతో తాండూర్ నియోజకవర్గం లోని బిసి వర్గాలకు చెందిన వారు రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా బిసి రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరుతూ ఈ నెల 18న జరగనున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు టి.జె.ఎ స్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. ఇట్టి బందును విజయవంతం చేసేందుకు రాజకీయాలను పక్కనపెట్టి బీసీ సామాజిక వర్గం భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

# ఆలయ అభివృద్ధిలో ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులతో కలెక్టర్

**కొడంగల్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్ :**వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజక వర్గ కేంద్రంలో గల శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణ లో బాగంగా ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులతో సమావేశము నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.బుధ వారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా నిగోసేషణ్ కమిటి ద్వార జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశము నిర్వహించడం జరిగింది. దేవాలయ విస్తరణ లో బాగంగా సుమారు 8000 గజాలలో భూ సేకరణకు సంబంధించి ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలతో మాట్లాడారు. భూమి విలువ, ఇండ్ల విలువ ను బట్టి నష్టపరిహారంతో పాటుగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిని చెల్లించడం జరుగుతుందన్నారు. పై విదంగా ఇండ్ల నష్ట పరిహారం తో పాటుగా స్వచ్ఛందంగా ఇవ్వడానికిఅంగీకరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగీ లాల్ , కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇ ఇ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్




కమిషనర్ బలరాం నాయక్, ఆలయ ఇ ఓ రాజేందర్ రెడ్డి, తహసిల్దార్ రాంబాబు , జి సెక్షన్ సుపరింతెన్డేంట్ నఫీజ్ పాతిమా , సంబంధిత అధికారులు ాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

### - సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్



**కొడంగల్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి న్యూస్ :** 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ అన్నారు, కోడంగల్ లోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జనాభాను లెక్కించి దాని ప్రకారమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జీవో తెచ్చారని దాన్ని కొట్టివేయటం బాధాకరమనా న్రు, సిపిఐ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు మద్దతు ఇస్తూ కోర్టు కేసులో ఇంప్లీడ్ అయిందన్నారు, బీసీలకు రిజర్వేషన్లు పెంచడంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదన్నారు, తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ ప్రతిపాదన వచ్చినా పార్లమెంట్‌లో చట్టం చేయకుండా మోదీ ప్రభుత్వం అడ్డుపడుతోం దన్నారు,బీజేపీ నిజంగా బీసీల పక్షాన ఉంటే రాబోయే పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్. హుస్సేన్. భీమప్ప. రాజు తదితరులు పాల్గొన్నారు.

# శివారెడ్డిపల్లి లో పాడి పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చిన పశు వైద్య సిబ్బంది





**దోమ అక్టోబర్ 15 ( ప్రజా జ్యోతి ) :** తెలంగాణ ప్రభుత్వం పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ దోమ మండలం వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పరిగి శాసనసభ్యులు,డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం నాడు శివారెడ్డి పల్లి గ్రామం దోమ మండలం లో పాడి పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సదానందం పాల్గొని గాలికుంటు టీకాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పరశురాం రెడ్డి మాట్లాడుతూ.. పాడి రైతులందరూ సకాలంలో గాలికుంటు టీకాలు వేయించుకొని పశువులు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.అదేవిధంగా పరిగి నియోజకవర్గస్థాయిలో ప్రతి పశువుల కొట్టం వద్దకి పశు వైద్య సేవలు అందించాలని, మొబైల్ వ్యాక్సిన్ సేవలను జెండా ఊపి ప్రారంభించారు.ఏటిఎంఏ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి 75% సబ్సిడీతో రాయితీ పశుగ్రాస విత్తనాలను రైతులకి అందించడం జరిగింది. స్థానిక నాయకులు రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక అభివృద్ధిలో పాడి పరిశ్రమ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో పరిగి ఏడి డాక్టర్ అంకం రాజు మాట్లాడుతూ..మండలంలోని సిబ్బందిని మూడు టీములుగా విభజించి ప్రతి గ్రామ గ్రామానికి ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక మండల పశు వైద్యాధికారి డాక్టర్ చందన మాట్లాడుతూ.. అక్టోబర్ 15 నుండి నెల రోజులపాటు ఈ ఉచిత గాలికుంటు టీకాలు కార్యక్రమం ఉంటుంది అని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ ఏటిఎంఏ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి మరియు పరిగి ఏఎంసి చైర్మన్ భూమన్న గారి పరశురాం రెడ్డి,దోమ మండల పిఏసియస్ చైర్మన్ ఏ యాదవ రెడ్డి,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి మరియు ఏటిఎంఏ కమిటీ డైరెక్టర్లు లింగయ్య,రాజశేఖర్ రెడ్డి, నరసింహులు గౌడ్, రాజేష్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్స్ ప్రభాకర్ రెడ్డి,డి శాంత కుమార్, ఏం బందయ్యా,ఈ నరసింహులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,బి యాదయ్య గౌడ్,నరేందర్ రెడ్డి, కుమ్మరి చెన్నయ్య,అర్జున్ రెడ్డి,విక్రం రెడ్డి,అనంత రెడ్డి మరియు మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి మరియు పరిగి మండల పశు వైద్యాధికారి డాక్టర్ కే ఆనంద్,దోమ పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



# మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను తరలించొద్దు

**గురువారం నిర్వహించే బంద్ కు విద్యాసంస్థల యజమాన్యాలు సహకరించాలి అని గారికి స్కూల్ యజమాన్యలకి ముందుగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది**

**ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్**



**కోడంగల్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్ :** మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను కోడంగల్ నుండి తరలించవద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్ లు అన్నారు, కోడంగల్ లోని వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గురువారం కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ కు ఎస్ఎఫ్ఐ మద్దతు తెలియజేస్తుందన్నారు, విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలన్నారు, కోడంగల్ లో నిర్వహించే విద్యాలయాలను తరలించడం సరైనది కాదన్నారు, ఇప్పటికే కోడంగల్ ప్రాంతం చాలా వెనుకబాటుకు గురైందని ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి ఉండడంతో అభివృద్ధి జరుగుతూనే ఆశతో ఈ ప్రాంత ప్రజలు ఉంటే మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు వస్తే కాంత అభివృద్ధి జరుగుతుందని ఆశించిన ప్రజలకు తరలింపుతో నిరాశనే మిగులుస్తున్నారన్నారు, మెడికల్ కళాశాల నిర్మాణం కోసం భూ సేకరణ చేసి దానికి అనుబంధంగా 220 పడకల ఆసుపత్రిని నిర్మించి ఇప్పుడు తరలిస్తామన్నడం సరైంది కాదన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి పునరాలోచించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మారుతీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# మహిళ అదృశ్యం



**బషీరాబాద్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి** మహిళ అదృశ్యమైన సంఘటన ఎస్ఐ నుమాన్ అలీ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లాబషీరాబాద్ మండలం కంసాన్ పల్లి (బి)గ్రామానికి చెందిన తలారి బాబు, తండ్రి చంద్రయ్య, వయసు 43 సంవత్సరాలు,తనభార్యఅయిన తలారినర్మద,వయసు38 సంవత్సరాలు తేదీ11నాడు ఉదయం 04.30 గంటల సమయంలో తన ఉరి నుండి తన తల్లి గారి ఊరు అయినటువంటి హైదరాబాద్ కివెళ్తాను అని చెప్పి వెళ్ళింది. కానీ తర్వాత తెలుసుకోగా ఆమె తన తల్లిగారు ఇంటికి వెళ్లలేదు అని తెలిసింది, తిరిగి తన ఇంటికి కూడా రాకపోవడంతో తలారి బాబుతన కుటుంబంతో కలిసి తమ బంధువులు మరియు తెలిసిన వాళ్ళ దగ్గర తన భార్య కోసం వెతకగా ఆచూకీ లభించకపోవడంతో బుదువారం రోజు బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కి వచ్చి పిర్యాదు చేయగా,ఇట్టి విషయమై బషీరాబాద్ ఎస్ఐ నుమాన్ అలీ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగిందని అన్నారు.

# డిజిటల్ విద్యా పద్ధతులతో విద్యాబోధన చేయాలి



**మోమిన్ పెట్ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)** ఎంఈఓ మల్లేశం . మోమిన్ పేట్ (స్నేహిత ఎక్స్ ప్రెస్)బుధవారం నాడు మోమిన్ పేట్ పేట్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల డిజిటల్ లిటరసీ శిక్షణా కార్యక్రమం మూడు రోజులపాటు జరిగింది ఈ కార్యక్రమంలో మర్పల్లి, మోమిన్ పేట్ ,బంటారం, కోటపల్లి మండల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ పద్ధతులలో చేయాలని అప్పుడే విద్యార్థులకు అర్ధమవుతుందని అన్నారు. “%ూా దీూాఖ ాచీ ణ×+×ూూా ా×ుజు=ూాజ్% (బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ లిటరసీ)” పై భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు అవగాహన కలిగి ఉండాలని అప్పుడే విద్యార్థులకు సరళమైన నూతన డిజిటల్ పద్ధతుల ద్వారా విద్యార్థి విద్యార్థులకు అర్ధమవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నూతన విద్య పద్ధతులను విద్యా బోధన చేసినప్పుడు సమర్ధవంతంగా అర్ధమవుతుందని అన్నారు.కార్యక్రమంలో మర్పల్లి ఎంఈఓ అంజిలయ్య. కోటపల్లి ఎంఈఓ చంద్రయ్య రిసోర్స్ పర్సన్స్‌గా మదనా చారి.శివకుమార్. కాజా పాషా అనురాధ. తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమైన గాలికుంటూ నివారణ టీకాలు

## చంద్రాయన్‌పల్లి, మొరంగపల్లిలో ఉచిత గాలి కుంటు నివారణ టీకా



**మోమిన్ పేట్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి )** మోమిన్‌పేట్ మండల పరిధిలో బుధవారం రోజు చంద్రాయన్‌పల్లి మరియు మొరంగపల్లి గ్రామాల్లో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 334 పశువులకు టీకాలు వేయడం జరిగింది.అలాగే చంద్రాయన్‌పల్లి గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల పరీక్షా శిబిరం కూడా ఏర్పాటు చేయబడింది. ఇందులో 18 పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేయడం జరిగింది. అదనంగా లేగ దూడలకు నట్టల నివారణ మందులు కూడా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ గీత , ఎల్ఎస్ఎఎస్.కె. మహమూద్, మండల పశు వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రైతులకు ఉపయోగకరంగా నిలుస్తుందని పశువైద్యాధికారి డాక్టర్ గీత తెలిపారు.

# మోమిన్‌పేట్ లో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం హాజరైన ఎంపీఓ, ఎంఈఓ



**మోమిన్‌పేట్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి** పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు మోమిన్‌పేట్ లో మండలస్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గర్భిణీలు, బాలింతలు, తల్లులు, ఆశా వర్కర్లు, టీచర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సూపర్వైజర్ పుష్పలత తల్లులతో మాట్లాడుతూ పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్న పిల్లల ఆరోగ్యానికి అవసరమైన పోషకాహార వంటకాల గురించి అవగాహన కల్పించారు. అలాగే పరిశుభ్రత, శుభ్రమైన ఆహారం మరియు నీటి ప్రాముఖ్యతను కూడా వివరించారు.మండలంలోని టీచర్లు ప్రతి ఒక్కరు ఒక్కో రకమైన పోషకాహార వంటకాలు సిద్ధం చేసి డెమోలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. పోషకాహారం ప్రాధాన్యతను ప్రజల్లో విస్తృతంగా చాటడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాదగిరి , ఎంఈఓ మల్లేశం , గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం నర్సింలు , సిహెచ్ఓ శశికళ , పిహెచ్ ఎన్ దీన , మోమిన్ పేట్ పంచాయతీ సెక్రటరీ స్వప్న , మండలంలోని అంగన్వాడీ టీచర్లు ప్రమీల, వసంత, రేణుక, భాగ్య, మమత తదితరులు, అలాగే ఆశ కార్యకర్తలు ఆయమ్మలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను తరలించొద్దు

**- ముస్లిం వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎస్ ఎస్ కె సలీం**



**కోడంగల్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్ :** మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను కోడంగల్ నుండి తరలించవద్దని అన్నారు, కోడంగల్ లోని వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గురువారం కేడిపి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ కు మద్దతు తెలియజేస్తున్నామన్నారు , కోడంగల్ లో నిర్వహించే విద్యాలయాలను తరలించడం సరైనది కాదన్నారు, ఇప్పటికే కోడంగల్ ప్రాంతం చాలా వెనుకబాటుకు గురైందని ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి ఉండడంతో అభివృద్ధి జరుగుతుందనే ఆశతో ఈ ప్రాంత ప్రజలు ఉంటే మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు వస్తే అభివృద్ధి జరుగుతుందని ఆశించిన ప్రజలకు తరలింపుతో నిరాశనే మిగులుస్తున్నారన్నారు, మెడికల్ కళాశాల నిర్మాణం కోసం భూ సేకరణ చేసి దానికి అనుబంధంగా 220 పడకల ఆసుపత్రిని నిర్మించి ఇప్పుడు తరలిస్తామన్నడం సరైంది కాదన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి పునరాలోచించుకోవాలని కోరారు .

# సార్ నాకు న్యాయం చేయండి

**జిల్లాఎస్పీకి పిర్యాదు చేసిన రాజుగౌడ్**

**బషీరాబాద్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన రాజు గౌడ్ వికలాంగుడి మీద దాడి చేసిన బోయ వెంకటయ్య పై కేసు చేయకుండా వికలాంగుడైన రాజు గౌడ్ పై కేసు నమోదు చేయడం నిర్లక్ష్యం వహిస్తున్న బషీరాబాద్ ఎస్ఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం రోజు వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ని కలిసిన విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ, బషీరాబాద్ ఎంఆర్పిఎస్ ఇన్చార్జి కృష్ణ, ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

